# IIT Hyderabad Launches Nuclear Technology Orientation Programme with Industry Partner Crimson Energy Experts

**Highlights**

- 3-month residential programme to build skilled workforce for India's growing nuclear energy sector
- Joint initiative by IIT Hyderabad and Crimson Energy Experts Pvt. Ltd.
- Participants to learn from IIT Hyderabad faculty and experienced Scientists and Engineers from the Department of Atomic Energy ecosystem

---

**Hyderabad, 23 June 2026:** In a significant step towards strengthening India's nuclear energy talent pipeline, the Indian Institute of Technology Hyderabad (IITH), in collaboration with Crimson Energy Experts Pvt. Ltd. (CEEPL), has announced the launch of the **Nuclear Technology Orientation Programme (NTOP)**, a first-of-its-kind three-month residential programme designed to equip Engineers and Professionals with a comprehensive understanding of nuclear power technologies and operations. The programme will commence on **August 3, 2026**, at the IITH campus.

As India accelerates its clean energy transition and expands its nuclear power capacity, the demand for trained professionals with domain knowledge in nuclear technologies is expected to grow significantly. The NTOP aims to bridge this industry-academia gap by offering participants exposure to the technical, operational, safety, and regulatory aspects of nuclear power generation.

The programme is targeted at early and mid-career Engineers, Managers from EPC companies, manufacturing professionals, engineering consultants, power sector personnel, and executives from public sector undertakings engaged in energy and infrastructure development. The curriculum combines foundational nuclear engineering concepts with practical industry perspectives and covers topics such as Reactor Physics, Reactor Engineering, Radiation shielding, Nuclear safety, Waste management, Reactor instrumentation and Control systems, Thermal hydraulics, Quality assurance, Emergency preparedness, and Advanced Nuclear technologies including Small Modular Reactors (SMRs).

A key highlight of the programme is the involvement of distinguished faculty members from IITH alongside experienced Scientists and Engineers who have served in leading Department of Atomic Energy (DAE) organisations, including the Nuclear Fuel Complex (NFC), Bhabha Atomic Research Centre (BARC), Nuclear Power Corporation of India Ltd. (NPCIL), and BHAVINI. Many of the experts have played critical roles in the design, manufacturing, operation, and regulation of nuclear power reactors in India.

Speaking on the launch of the programme, **Prof. B S Murty, Director, IITH**, said: *"As India advances towards energy security and sustainable growth, nuclear energy will play an increasingly important role in the country's clean energy future. Through this programme, IITH aims to contribute to capacity building by bringing together academic expertise and industry experience to develop a highly skilled workforce for strategic sectors. The initiative reflects our commitment to creating industry-relevant learning opportunities that address national priorities and future technology needs."*

**Commodore R D Mane, President Nuclear, CEEPL said on launch of the Pioneering Programme:** *"India's Nuclear Renaissance is not a distant ambition; it is happening now, and talent will determine who leads it. With the SHANTI Act unlocking a new era for India's civil nuclear sector, our partnership with IITH is a bold commitment to building nuclear professionals of the highest global calibre, trained by state-of-the-art faculty who bring the frontier of nuclear science into the classroom. As knowledge and technology percolate across the sector, we are equally determined to position India as the world's destination for cost-efficient nuclear equipment manufacturing and services — and that future begins with the people we develop today."*

Participants completing the programme will receive a joint certificate from IITH and Crimson Energy Experts Pvt. Ltd. Beyond technical learning, the programme is expected to create a platform for networking and collaboration among professionals, researchers, industry experts, and policymakers involved in India's nuclear energy ecosystem.

The launch of NTOP further reinforces IIT Hyderabad's growing engagement with industry-led professional education programmes and its commitment to supporting national missions through technology, research, and human resource development.

---

**About CEEPL:**

Established in 2012, Crimson Energy Experts Private Limited is a niche technology company which operates in three verticals; viz Nuclear, Defence and Artificial Intelligence. The company is among the few companies in India with Nuclear Reactor design capability, having completed the concept design of a Small Modular Reactor and presently progressing a Micro reactor in partnership with IITH and IIT Jammu. Crimson boasts of an elite team of experts drawn from eminent scientists from BARC and NPCIL, with exceptional domain knowledge and vast industry experience. Crimson is rapidly growing and developing into a strategic platform interfacing multiple Nuclear stakeholders including technology providers, design experts, industry stalwarts, manufacturers and investors for Nuclear Projects, in the Nation's pursuit of 'AtmaNirbharata' in Nuclear sector, under the able guidance of DAE and BARC.

**About IITH:**

IITH, established in 2008, has reached a respectable position in academics, research, technology development, and Start-ups in a short span of 17+ years. In the National Institutional Ranking Framework (NIRF-2025), IITH is ranked 7$^{th}$ among Engineering institutes (crossing a first-generation IIT this year), and is ranked 6$^{th}$ in Innovation, while it has maintained its rank within the top 10 Engineering Institutes ever since NIRF was launched. IITH is ranked 588$^{th}$ in the QS World University Ranking 2027 and 270$^{th}$ in QS Asian University Rankings 2026 (123$^{rd}$ global ranking in citations per faculty). IITH has recorded a major leap in the QS World University Rankings 2026 by Subject, entering the global Top 400 in Engineering & Technology with a rank of 395, marking a sharp improvement from the 501–550 band in 2025. IITH secured 46 positions by 31 faculties in the Stanford /Elsevier Global Top 2% Scientists list 2025 across two categories. IITH has been striving for excellence with a motto of "Inventing & Innovating in Technology for Humanity (IITH)".

With 345+ full-time Faculty, 355+ non-teaching Staff and 5,720+ Students (PG+PhD students accounting for about 60%), IITH has a strong research focus with 5640+ R&D Projects worth of Rs. 1800+ Cr (Rs. 245+ Cr funding in 2025-26), 13,750+ Publications, 2,76,400+ Citations, 163 h-index, 755 Patents (250 Patents in 2025, i.e., 0.75 patents per faculty in 2025, making it possibly the best Indian institute in terms of patents filed per faculty in a year), and about 300 Start-ups (that have generated 1100+ jobs with a revenue of Rs. 1500+ Cr).

The thrust areas of research at IITH are: next-generation telecommunications, autonomous navigation, robotics & intelligent systems, semiconductors & devices, additive manufacturing, advanced materials & critical minerals, healthcare, energy, materials characterization, sustainability, climate change, smart mobility, EV technology, catalysis, quantum technologies, AI embedded computational engineering, design, AR/VR, waste management, and rural development.

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit** *https://www.iith.ac.in/* **|| You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**

## క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ భాగస్వామ్యంతో 'న్యూక్లియర్ టెక్నాలజీ ఓరియెంటేషన్ ప్రోగ్రామ్'ను ప్రారంభించిన ఐఐటీ హైదరాబాద్

**ముఖ్యాంశాలు**

- భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న అణుశక్తి రంగానికి నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దేందుకు మూడు నెలల నివాస శిక్షణా కార్యక్రమం.
- ఐఐటీ హైదరాబాద్ మరియు క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం.
- ఐఐటీ హైదరాబాద్ అధ్యాపకులతో పాటు అణుశక్తి విభాగం (Department of Atomic Energy) పరిధిలో పనిచేసిన అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల నుంచి శిక్షణ పొందే అవకాశం పాల్గొనేవారికి కల్పించబడుతుంది.

---

**హైదరాబాద్, జూన్ 23, 2026:**
భారతదేశ అణుశక్తి రంగానికి అవసరమైన నైపుణ్య మానవ వనరులను తయారు చేసే దిశగా కీలక ముందడుగుగా, భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ (IIT Hyderabad - IITH) మరియు క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (CEEPL) సంయుక్తంగా న్యూక్లియర్ టెక్నాలజీ ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ **(NTOP)** ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించాయి. మూడు నెలలపాటు నివాస విధానంలో నిర్వహించబడే ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమం, ఇంజినీర్లు మరియు నిపుణులకు అణుశక్తి సాంకేతికతలు, వాటి నిర్వహణపై సమగ్ర అవగాహన కల్పించేందుకు రూపొందించబడింది. ఈ కార్యక్రమం 2026 ఆగస్టు 3న ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలో ప్రారంభం కానుంది.

భారతదేశం స్వచ్ఛమైన ఇంధన మార్పు దిశగా వేగంగా అడుగులు వేస్తూ అణుశక్తి సామర్థ్యాన్ని విస్తరించుకుంటున్న నేపథ్యంలో, అణు సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం కలిగిన మానవ వనరుల అవసరం గణనీయంగా పెరగనుంది. ఈ నేపథ్యంలో పరిశ్రమ-విద్యాసంస్థల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తూ, అణుశక్తి ఉత్పత్తికి సంబంధించిన సాంకేతిక, నిర్వహణ, భద్రత మరియు నియంత్రణ అంశాలపై పాల్గొనేవారికి ప్రత్యక్ష అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

ఈ కార్యక్రమం ప్రారంభ మరియు మధ్యస్థాయి వృత్తి జీవితంలో ఉన్న ఇంజినీర్లు, ఈపీసీ (EPC) సంస్థల మేనేజర్లు, తయారీ రంగ నిపుణులు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు, విద్యుత్ రంగ సిబ్బంది, అలాగే ఇంధన మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో నిమగ్నమైన ప్రభుత్వ రంగ సంస్థల అధికారులను లక్ష్యంగా పెట్టుకొని రూపొందించబడింది. పాఠ్యాంశాల్లో ప్రాథమిక అణు ఇంజినీరింగ్ భావనలతో పాటు పరిశ్రమ అనుభవాన్ని మేళవిస్తూ, రియాక్టర్ ఫిజిక్స్, రియాక్టర్ ఇంజినీరింగ్, రేడియేషన్ షీల్డింగ్, అణు భద్రత, వ్యర్థాల నిర్వహణ, రియాక్టర్ ఇన్‌స్ట్రుమెంటేషన్ మరియు కంట్రోల్ సిస్టమ్స్, థర్మల్ హైడ్రాలిక్స్, నాణ్యత హామీ, అత్యవసర పరిస్థితుల నిర్వహణ, చిన్న మాడ్యులర్ రియాక్టర్లు **(SMRs)** వంటి ఆధునిక అణు సాంకేతికతలు వంటి అంశాలు బోధించబడతాయి.

ఈ కార్యక్రమం ప్రత్యేకత ఏమిటంటే, ఐఐటీ హైదరాబాద్ అధ్యాపకులతో పాటు అణుశక్తి విభాగం (DAE) పరిధిలోని ప్రముఖ సంస్థలైన న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ **(NFC)**, భాభా అణు పరిశోధనా కేంద్రం **(BARC)**, న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ **(NPCIL)**, భవిని **(BHAVINI)** వంటి సంస్థల్లో సేవలందించిన అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు కూడా శిక్షణ అందించనున్నారు. వీరిలో అనేక మంది భారతదేశంలోని అణు రియాక్టర్ల రూపకల్పన, తయారీ, నిర్వహణ మరియు నియంత్రణలో కీలక పాత్ర పోషించారు.

ఈ కార్యక్రమం ప్రారంభంపై ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ,
"భారతదేశం ఇంధన భద్రత మరియు స్థిరమైన అభివృద్ధి దిశగా పయనిస్తున్న ఈ సమయంలో, దేశ స్వచ్ఛ ఇంధన భవిష్యత్తులో అణుశక్తి కీలక పాత్ర పోషించనుంది. విద్యాసంస్థల నైపుణ్యాన్ని పరిశ్రమ అనుభవంతో మేళవించడం ద్వారా వ్యూహాత్మక రంగాలకు అవసరమైన అత్యున్నత నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం లక్ష్యం. జాతీయ అవసరాలు మరియు భవిష్యత్ సాంకేతిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని పరిశ్రమకు అనుగుణమైన విద్యా అవకాశాలను సృష్టించాలన్న మా నిబద్ధతకు ఇది నిదర్శనం" అని తెలిపారు.

క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (CEEPL) న్యూక్లియర్ విభాగ అధ్యక్షుడు కమోడోర్ ఆర్.డి. మానే మాట్లాడుతూ,
"భారతదేశ అణుశక్తి పునరుజ్జీవనం దూర లక్ష్యం కాదు; అది ప్రస్తుతం జరుగుతోంది. దీనికి నాయకత్వం వహించేది నైపుణ్యమే. SHANTI చట్టం భారత పౌర అణుశక్తి రంగానికి కొత్త దశను ప్రారంభించిన నేపథ్యంలో, ఐఐటీ హైదరాబాద్‌తో మా భాగస్వామ్యం ప్రపంచ స్థాయి అణు నిపుణులను తీర్చిదిద్దే దిశగా ఒక ధైర్యవంతమైన అడుగు. అణు శాస్త్రంలో అత్యాధునిక పరిజ్ఞానాన్ని తరగతి గదికి తీసుకువచ్చే ప్రముఖ అధ్యాపకుల ఆధ్వర్యంలో శిక్షణ అందించబడుతుంది. అదేవిధంగా, తక్కువ వ్యయంతో అణు పరికరాల తయారీ మరియు సేవలలో ప్రపంచ కేంద్రంగా భారతదేశాన్ని నిలబెట్టాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాము. ఆ భవిష్యత్తుకు పునాది నేడు

మనం తయారు చేస్తున్న మానవ వనరులే” అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వారికి ఐఐటీ హైదరాబాద్ మరియు క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ధ్రువపత్రం ప్రదానం చేయబడుతుంది. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, ఈ కార్యక్రమం అణుశక్తి రంగానికి చెందిన నిపుణులు, పరిశోధకులు, పరిశ్రమ ప్రతినిధులు మరియు విధాన రూపకర్తల మధ్య పరస్పర సహకారం, నెట్‌వర్కింగ్‌కు వేదికగా నిలుస్తుందని భావిస్తున్నారు.
NTOP ప్రారంభం ద్వారా, పరిశ్రమ ఆధారిత వృత్తి విద్యా కార్యక్రమాల్లో ఐఐటీ హైదరాబాద్ పెరుగుతున్న భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, సాంకేతికత, పరిశోధన మరియు మానవ వనరుల అభివృద్ధి ద్వారా జాతీయ లక్ష్యాలకు మద్దతు ఇవ్వాలన్న సంస్థ నిబద్ధతను మరోసారి చాటిచెప్పింది.

---

## CEEPL గురించి:

2012లో స్థాపించబడిన క్రిమ్సన్ ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ **(CEEPL)** ఒక ప్రత్యేక సాంకేతిక సంస్థ. ఇది ప్రధానంగా అణుశక్తి **(Nuclear),** రక్షణ **(Defence)** మరియు కృత్రిమ మేధస్సు **(Artificial Intelligence)** అనే మూడు విభాగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అణు రియాక్టర్ రూపకల్పన సామర్థ్యాన్ని కలిగి ఉన్న భారతదేశంలోని కొద్దిమంది సంస్థలలో ఇది ఒకటి. సంస్థ ఇప్పటికే ఒక స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ **(SMR)** భావనాత్మక రూపకల్పనను విజయవంతంగా పూర్తి చేసింది. ప్రస్తుతం ఐఐటీ హైదరాబాద్ (IITH) మరియు ఐఐటీ జమ్మూతో భాగస్వామ్యంగా ఒక మైక్రో రియాక్టర్ అభివృద్ధి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోంది.
భాభా అణు పరిశోధనా కేంద్రం (BARC) మరియు న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (NPCIL) వంటి ప్రముఖ సంస్థల నుంచి వచ్చిన అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలతో కూడిన అత్యున్నత నిపుణుల బృందం క్రిమ్సన్‌కు ప్రత్యేక బలంగా నిలుస్తోంది. వీరు అణుశక్తి రంగంలో విశిష్ట నైపుణ్యం మరియు విస్తృత పారిశ్రామిక అనుభవాన్ని కలిగి ఉన్నారు.
అణుశక్తి రంగంలో ‘ఆత్మనిర్భరత’ సాధన దిశగా, అణుశక్తి విభాగం (DAE) మరియు భాభా అణు పరిశోధనా కేంద్రం (BARC) మార్గదర్శకత్వంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే సంస్థలు, రూపకల్పన నిపుణులు, పరిశ్రమ దిగ్గజాలు, తయారీదారులు మరియు పెట్టుబడిదారులతో సహా వివిధ భాగస్వామ్య వర్గాలను అనుసంధానించే వ్యూహాత్మక వేదికగా క్రిమ్సన్ వేగంగా అభివృద్ధి చెందుతోంది.

## ఐఐటీ హైదరాబాద్ **(IITH)** గురించి:

2008లో స్థాపించబడిన భారతీయ సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ (IITH), కేవలం 17 సంవత్సరాల వ్యవధిలోనే విద్యా, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి మరియు స్టార్టప్‌ల రంగాల్లో విశిష్ట స్థాయిని సాధించింది. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (NIRF-2025)లో ఇంజినీరింగ్ విద్యాసంస్థలలో ఐఐటీ హైదరాబాద్ 7వ స్థానాన్ని (ఈ ఏడాది తొలి తరం ఐఐటీలలో ఒకదాన్ని అధిగమిస్తూ) మరియు ఇన్నోవేషన్ విభాగంలో 6వ స్థానాన్ని సాధించింది. NIRF ప్రారంభమైనప్పటి నుంచి ఎప్పటికప్పుడు దేశంలోని టాప్-10 ఇంజినీరింగ్ సంస్థలలో తన స్థానాన్ని నిలబెట్టుకుంటూ వస్తోంది.
QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2027లో IITH ప్రపంచవ్యాప్తంగా 588వ స్థానాన్ని, QS ఆసియన్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో 270వ స్థానాన్ని పొందింది. అధ్యాపకుడికి లభించిన పరిశోధన ఉల్లేఖనాల (Citations per Faculty) పరంగా ప్రపంచవ్యాప్తంగా 123వ స్థానంలో నిలిచింది. QS వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026 బై సబ్జెక్ట్‌లో ఇంజినీరింగ్ & టెక్నాలజీ విభాగంలో ప్రపంచ టాప్-400లో 395వ స్థానాన్ని సాధించడం ద్వారా, 2025లోని 501–550 స్థాయి నుంచి గణనీయమైన పురోగతిని నమోదు చేసింది.
స్టాన్‌ఫోర్డ్ / ఎల్సీవియర్ గ్లోబల్ టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితా–2025లో, ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన 31 మంది అధ్యాపకులు రెండు విభాగాల్లో మొత్తం 46 స్థానాలను సాధించారు. “మానవాళి కోసం సాంకేతికతలో ఆవిష్కరణలు మరియు నవకల్పనలు” (*Inventing & Innovating in Technology for Humanity - IITH*) అనే నినాదంతో సంస్థ అత్యున్నత ప్రమాణాల వైపు పయనిస్తోంది.
345 మందికి పైగా పూర్తి స్థాయి అధ్యాపకులు, 355 మందికి పైగా బోధనేతర సిబ్బంది, 5,720 మందికి పైగా విద్యార్థులతో (వీరిలో సుమారు 60 శాతం పీజీ మరియు పీహెచ్‌డీ విద్యార్థులు), ఐఐటీ హైదరాబాద్ పరిశోధనకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. సంస్థలో రూ. 1,800 కోట్లకు పైగా విలువైన 5,640కి పైగా పరిశోధన మరియు అభివృద్ధి (R&D) ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. 2025-26లో మాత్రమే రూ. 245 కోట్లకు పైగా పరిశోధన నిధులు సమకూరాయి. ఇప్పటివరకు 13,750కి పైగా పరిశోధనా ప్రచురణలు, 2,76,400కి పైగా ఉల్లేఖనలు (Citations), 163 హెచ్-ఇండెక్స్, 755 పేటెంట్లు నమోదయ్యాయి. 2025 సంవత్సరంలోనే 250 పేటెంట్లు దాఖలు చేయడం ద్వారా ఒక్కో అధ్యాపకుడికి సగటున 0.75 పేటెంట్లతో, సంవత్సరానికి అధ్యాపకుడికి అత్యధిక పేటెంట్లు నమోదు చేసే భారతీయ విద్యాసంస్థలలో అగ్రగామిగా నిలిచే అవకాశాన్ని IITH సాధించింది.
అదనంగా, సుమారు 300 స్టార్టప్‌లను ప్రోత్సహించడం ద్వారా 1,100కి పైగా ఉద్యోగాలను సృష్టించడంతో పాటు,

రూ. 1,500 కోట్లకు పైగా ఆదాయాన్ని సాధించే వ్యాపార పర్యావరణాన్ని ఏర్పరచింది.

ఐఐటీ హైదరాబాద్‌లో ప్రధాన పరిశోధనా రంగాలు: తదుపరి తరం టెలికమ్యూనికేషన్లు, స్వయంచాలక నావిగేషన్ వ్యవస్థలు, రోబోటిక్స్ మరియు మేధో వ్యవస్థలు, సెమీకండక్టర్లు మరియు పరికరాలు, అడిటివ్ తయారీ (3D ప్రింటింగ్), అధునాతన పదార్థాలు మరియు కీలక ఖనిజాలు, ఆరోగ్య సంరక్షణ, ఇంధన రంగం, పదార్థాల విశ్లేషణ (మెటీరియల్స్ క్యారెక్టరైజేషన్), స్థిరమైన అభివృద్ధి మరియు వాతావరణ మార్పులు, స్మార్ట్ మొబిలిటీ మరియు ఎలక్ట్రిక్ వాహన (EV) సాంకేతికత, ఉత్ప్రేరక శాస్త్రం (క్యాటలిసిస్), క్వాంటమ్ సాంకేతికతలు, కృత్రిమ మేధస్సు ఆధారిత కంప్యూటేషనల్ ఇంజినీరింగ్, డిజైన్, ఆగ్మెంటెడ్ రియాలిటీ (AR), వర్చువల్ రియాలిటీ (VR), వ్యర్థాల నిర్వహణ మరియు గ్రామీణాభివృద్ధి. ఇవన్నీ దేశ అవసరాలు, భవిష్యత్ సాంకేతిక పరిణామాలు మరియు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని ఐఐటీ హైదరాబాద్‌లో ప్రాధాన్య పరిశోధనా రంగాలుగా అభివృద్ధి చెందుతున్నాయి..

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit** *https://www.iith.ac.in/* **|| You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**